
# ఈ-కేవైసీ చేసుకుంటేనే మద్ధతు ధర

అయినవిల్లి, అక్టోబర్ 14 ( ప్రభాత వార్త ) : ఈ - క్రాప్ లో నమోదైన వివరాల ధృవీకరణ అనంతరం సంబంధిత రైతుల నుంచి ఈ-కేవైసీ తీసుకొనేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని వారికి రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ అధికారి వై ఆనంద కుమారి విజ్ఞప్తి చేశారు. అయినవిల్లి మండలంలోని నేదునూరు రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. పంట నమోదు ప్రక్రియలో రైతుల బయోమెట్రిక్ ( ఈ కేవైసీ ) తేడాలు , ఈ పంట నమోదులో వరి , కొబ్బరి , చేపల చెరువుల సర్వే నంబర్లను ఆయన పరిశీలించారు. రైతుల బయోమెట్రిక్ కియోస్క్ మిషన్ ద్వారా ఏవిధంగా జరుగుతున్నది పనిచేసిన విధానమును రైతులకు తెలియజేశారు. ఈ-కేవైసీ చేయించుకోని యెడల ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ప్రభుత్వ మద్దతు ధర లభించదని స్పష్టం చేశారు. కావున రైతులందరూ ఈ-కేవైసీ



ప్రక్రియకు సహకరించాలని , సంబంధిత వివరాలను పక్కాగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం నుండి రాజశేఖర్ , టెక్నికల్ అసిస్టెంట్ మురళి , స్థానిక వ్యవసాయ అధికారి వై శోభ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమావేశం నిర్వహించిన పరిపాలనాధికారి అమన్ శర్మ

యానాం 14,ప్రభాత వార్త :యానం నియోజకవర్గం నవంబరు 1న యానాం లో నిర్వహించనున్న కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి విమోచన దినోత్సవం ఏర్పాట్లపై ప్రాంతీయ పరిపాలనాధికారి అమన్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం ఆయన ఛాంబర్ లో యానాం లోని ఆయా శాఖల అధికారులతో విమోచన దినోత్సవం నిర్వహన, చేయవలసిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులకు పరిపాలనాధికారి పలు సూచనలు చేశారు. జి ఎం సి బాలయోగి క్రీడా మైదానంలో నిర్వహించే జాతీయ పతాకం ఆవిష్కరణ, కవాతు, సాంస్కృతిక తదితర కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని



అధికారులను పరిపాలనాధికారి ఆదేశించారు. ఎస్పీ బాలచంద్రన్, సీఐ గూటం శివ గణేష్, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవిశంకర్, అగ్నిమాపక శాఖ,తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి పవిత్రోత్సవాలు

మామిడికుదురు. అక్టోబర్14 ప్రభాతవార్త. మామిడికుదురు మండలం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో పవిత్రోత్సవములు రెండవ రోజు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉత్సవాలను పురస్కరించుకొని ఉదయం ఎనిమిది గంటలకు చతు స్థాన అర్చనలు ,అగ్ని ప్రతిష్టాపన, పవిత్ర ఆరోహణ, శ్రీవారికి 27 కళాశాలతో స్నపన తిరుమంజనం, ప్రాయశ్చిత్త హెూమం, నివేదన అనంతరం తీర్థప్రసాద గోష్టి సాయంత్రం 6 గంటలకు చతుస్థాన అర్చనలు, నివేదన ,మంగళ శాసనం అనంతరం తీర్థప్రసాద గోష్టి తదితర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమములో పి.గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు,ఎంపీటీసీ నెల్లి దుర్గాప్రసాద్, తులా గోపాలకృష్ణ,కొండేటి స్టాలిన్ బాబు కార్యకర్తలు



ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం కె .టి .నాగ వరప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, బత్తుల విజయ గంగారత్నం, మానుపాటి సూర్యకుమారి, గూటం శ్రీనివాస్, కొమ్ముల సూరిబాబు పి. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# హార్బర్ పేటలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం...

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు



కాకినాడ రూరల్, అక్టోబర్ 14(ప్రభాతవార్త) వాకలపూడి గ్రామం హార్బర్ పేట 5.60 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులను కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండల కో ఆప్షన్ సభ్యుడు సంగాడి మోషే ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ పరిశ్రమ వారి సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన 265 ,266 అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కోరమాండల్ ఇంటర్నేషనల్ పరిశ్రమ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయం అని ,హార్బర్ పేట లో అంగన్వాడీ కేంద్రాం నిర్మాణానికి సహకారం చేసిన కోరమాండల్ ఇంటర్నేషనల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సంపూర్ణపోషన పథకం ద్వారా వారికి కావలసిన పోషక పదార్థాలు అందించడం లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, కడుపులో శిశువు నుండి వృద్ధాప్యం వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, కోరమండల్ పరిశ్రమ ఉద్యోగులు శ్రీనివాస్, పద్మనాభం, వంశీ, ఐసిడిఎస్ కే ప్రవీణ,వై సిపి నాయకులు సంగాడి ఇజ్రాయిల్, చో డిపల్లి అప్పారావు,నల్ల రాణి,విజయ సారధి, భవాని పాల్గొన్నారు.

# ఫ్రైడే- డ్రైడేగా పాటించండి

## -ప్రజలకు ఎడిసి పిలుపు

కాకినాడ సిటీ, అక్టోబర్ 14,(ప్రభాతవార్త) : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఫ్రైడేను ఫ్రైడేగా పాటించి నిల్వ నీటిని తొలగించుకుని, పరిసరాలను కూడా పరిశుభ్రం చేసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు సూచించారు. శుక్రవారం ఆయన వైద్య నగర్, కమర్షియల్ టాక్స్ కాలనీ, సాంబమూర్తి నగర్ ప్రాంతాలలో పర్యటించారు. వర్షం కారణంగా నీరు నిలిచిన ప్రాంతాలను సందర్శించి స్థానికులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ డెంగీకారక దోమ స్వచ్ఛమైన నీటిలో వృద్ధి చెందుతుందని చెప్పారు. వాడి పడేసిన కొబ్బరి బొండాలు, టైర్లు, పూల కుండీలు, పెరళ్ళు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. నిలువ నీటిని తొలగించుకోవడం వల్ల చాలా వరకు డెంగీ వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు ఫ్రైడే ను డ్రై డే గా పాటించి స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ చేపట్టే



పారిశుధ్య నిర్వహణకు తోడు ప్రజల తోడ్పాటు కూడా ఉంటే సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చునన్నారు. సందర్భంగా ఆయన పారిశుద్ధ్య పనులను కూడా తనిఖీ చేశారు. ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతున్న తీరును ఆరా తీశారు. తడి పొడి చెత్త, హానికరవ్యర్థాలను వేరువేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి మాత్రమే అందజేయాలని ఆయన ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఏమైనా లోపాలు ఉంటే సమీపంలోని సచివాలయానికి తెలియజేయాలని కోరారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్లు,సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

# రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రజనీ కుమార్

రావులపాలెం, అక్టోబర్ 14, (ప్రభాతవార్త) : రావులపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎన్. రజనీ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ 1 టౌన్ నుంచి బదిలీ అయి రావులపాలెం సిఐగా నియమితులయ్యారు. మండలంలోని గోపాలపురంలో ఈ ఏడాది జూలై నెలలో తలెత్తిన ఒక వివాదం నేపథ్యంలో ఇక్కడ సిఐగా పనిచేస్తున్న ఎం.వెంకట నారాయణ బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఇక్కడ ఇన్చార్జి సిఐగా పి.గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్ బాధ్యతలు నిర్వహించారు. నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన రజనీ కుమార్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సర్కిల్



పరిధిలోని పోలీసు సిబ్బంది, పలువురు ఆయన్ను అభినందించారు.

# శబరిమలైకు పాదయాత్రగా గండేపల్లి శ్రీను స్వామి

## 1300 కిలోమీటర్లు పాదయాత్ర

గండేపల్లి అక్టోబర్ 14 (ప్రభాతవార్త): స్వామియే శరణమయ్యప్ప అంటూ గండేపల్లి నుంచి శబరిమలకు మహా పాదయాత్రగా కట్టా శ్రీను స్వామి సంకల్పానికి గండేపల్లి మాలధారణ లో ఉన్న అయ్యప్ప స్వామి భక్తులు నీరాజనాలు పలికారు. శ్రీను స్వామిని గండేపల్లి నుండి మురారి వరకు పాదయాత్ర చేస్తూ సాగనంపారు. ఈ సందర్భంగా కట్టా శ్రీను స్వామి మాట్లాడుతూ తన స్వగ్రామం నుండి దేవుని సంకల్పంతో శబరిమలకు పాదయాత్ర చేసేందుకు నిర్ణయించుకున్నానని నన్ను ఆ అయ్యప్ప స్వామి తోడుగా ఉండి శబరిమలకు చేరుస్తాడన్నాడు. నా కుటుంబ సభ్యులకు నా గ్రామస్తులకు స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి దినదిన అభివృద్ధి చెందాలని ఆశిస్తూ,తన మేనకోడలుకు మాటలు రావాలని ఈ పాదయాత్ర చేపట్టానన్నాడు. ఈ పాదయాత్రలో ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎంత కష్టం వచ్చినా ఆ స్వామివారిని స్మరించుకుంటూ ముందుకు సాగుతానని



తెలిపాడు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న గురుస్వాములు బొల్లం రెడ్డి రామకృష్ణ స్వామి, మేక సత్తిబాబు స్వామి, చిటికెల కన్నబాబు స్వామి, వెంపాటి సతీష్ స్వామి, సానిపినీ తారకం స్వామి, కర్రీ రమణ స్వామి మిగిలిన స్వాములతో పూలమాలతో స్వామి శరణం చేసుకుంటూ సాగనంపారు ఈ పాద యాత్ర సుమారు 13 వందల కిలోమీటర్లు వరకు సుమారు రెండు నెలలు పడుతుందని ఇటువంటి నిర్ణయానికి స్వామి భక్తికి గ్రామస్తులు మాలధారణలో ఉన్న స్వాములు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యవసాయగణనను పూర్తి చేయాలి..

## జిల్లా ముఖ్యప్రణాళిఖాధికారి పి.వీర్రాజు

రాజవొమ్మంగి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : వ్యవసాయ గణనను డిసెంబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లాముఖ్య ప్రణాళికాధికారి పి.వీర్రాజు సూచించారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ గణన కార్యక్రమంపై శుక్రవారం విఆర్వో లకు శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ గణన ఆధారంగా దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. జాతీయ స్థాయిలో ఆర్థిక సామాజిక అభివృద్ధి నిర్ధారించాలంటే 11వ గణన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. గణన పూర్తిస్థాయిలో జరిగినప్పుడే సంక్షేమ పథకాలు రైతులకు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై వి సుబ్రమణ్యాచారి, ఎస్. ఓ మురళీకృష్ణ , ఏఎస్ఓ చైతన్య, డిప్యూటీ తహసీల్దార్ అల్లి సత్యనారాయణ, విఆర్వోలు అందరూ పాల్గొన్నారు..



# మాకు న్యాయ్యం చెయ్యండి

సీతానగరం అక్టోబర్ 14 ప్రభాతవార్త : మండలంలో రఘుదేవపురం గ్రామానికి చెందిన పంతుల పోశారావు తన కుటుంబానికి న్యాయం చెయ్యాలంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ తనకుటుంబానికి పంచాయతీ కేటాయించిన స్థలంలో నివసిస్తాండగా చుట్టుప్రక్కల వారు ఆ స్థలం కాళీ చేయ్యాలని ఒత్తిడి తేవడంతోపాటు వేసుకున్న రేకుల షెడ్ కి తలుపులు బిగిస్తూన్నా, కరంట్ వెయిస్తూన్నా అభ్యంతరం పెడుతూన్నారని చుట్టుప్రక్కల ఉన్న చెత్త అంతా తమ ఇంటిముందు వేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తాము 2016లో ప్రభుత్వ పాఠశాల వంటసాల నిర్మాణానికి రెండు సెంట్ల భూమిని ఇచ్చానని దానికి బదులుగా ప్రస్తుతం నివసిస్తూన్న ఇల్లు పంచాయతి తీర్మానాల ద్వారా అప్పటి తెదేపా ప్రభుత్వం ఒకసారి ఇటీవల జూన్ 2021లో వైసీపీ ఒకసారి తీర్మానం చేసి కేటాయించారని ప్రస్తుతం



కొందరు వ్యక్తులు స్థలం కాళీచేయలని వేధింపులకు గురిచేస్తూన్నారని అన్నారు. పాఠశాలకు విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని ఆరోజు స్థలాన్ని ఇస్తే ఇప్పుడు వేధించడం ఏమిటని తాము10మంది కుటుంబ సభ్యులు ఉంటూంటే నిరంతరం వేధిస్తూ న్నారని అధికారులు ప్రజాప్రతినిధులు తమకు న్యాయం చేయాలని పోశారావు కోరారు.

# ప్రముఖ గ్రామీణ వైద్యులు వాసుదేవాచారి (వాసు) కు పరామర్శ



వి.ఆర్.పురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ఇటివల గుండెకు శాస్త్ర చికిత్స చేపించుకున్న చింతరేవుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ గ్రామీణ వైద్యులు నాంపల్లి వాసుదేవాచారి ( వాసు), ముత్యాల శ్రీనివాస్ రావులను గురువారం సర్పంచ్ పిట్టా రామారావు, కో.ఆపరేటీవ్ సొసైటీ అధ్యక్షులు ముత్యాల మురళిలు పరామర్శించారు. ఈ సంధర్భంగా వాసు ఆరోగ్య పరిస్తితిని వారు అడిగి తెలుసుకున్నారు. ఎందరో పేదరోగులకు వైద్య సేవలందించే, వాసు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా శాస్త్ర చికిత్సలు చేపించుకున్న వాసు, ముత్యాల శ్రీనివాస్ రావులు మాట్లాడారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల్లో వై.ఎస్.ఆర్.ఆరోగ్య శ్రీ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ఉండబట్టే తమలాంటి ఆర్ధిక స్తోమతలేని పేద రోగులు నేడు గుండెకు శాస్త్ర చికిత్స చేపించుకొని, ప్రాణాలు కాపాడుకోగల్గుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోటం జయరాజు, గూటాల ముత్యాల రావు, కోట్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉండేశ్వరపురం దాడి కేసులో న్యాయం చెయ్యాలి- రూల్ఆంధ్ర మూమెంట్ అధ్యక్షులు బర్రె



సీతానగరం అక్టోబర్ 14 ప్రభాతవార్త : ఇటీవల ఉండేశ్వరపురం గ్రామంలో దళితులపై జరిగిన దాడి కేసులో న్యాయం చేయాలని లేనిచో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని రూల్ ఆంధ్ర మూమెంట్ అధ్యక్షులు బర్రె ఆనంద్ కుమార్ అన్నారు. ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన బాధితుడుతో కలిసి ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని స్టేషన్ ముందు బైఠాయించి న్యాయం చెయ్యాలంటూ నినాదాలు చేశారు. డీఎస్పీ కె వెంకటేశ్వరరావు తో తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఒక సామాజిక వర్గానికి చెందిన కొందరు తమ కులానికి చెందిన వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టి దాడులు చేస్తే కేసును నీరుగార్చే విధంగా సెక్షన్లు పెట్టారని, తక్షణమే జరిగిన సంఘటన పై విచారణ జరిపి హత్యాయత్నం కేసుగా నమోదు చెయ్యాలని లేనిచో ఈ సమస్యను రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంగా చేసి న్యాయం జరిగేవరకూ పోరాడతామని దళితులకు అండగా ఉండాల్సిన వ్యవస్థలు పక్షపాతం చూపించడం మానుకోవాలని ఆనంద్ కుమార్ అన్నారు. ఉండేశ్వరపురం మిర్తిపాడు గ్రామాల యువకుల పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు

వార్త

## ఎస్సీ కాలనిలో అభివృద్దే మొదటి హామీ
# "వార్త "కు స్పందన



తాళ్ళపూడి అక్టోబర్ 14 (ప్రభాతవార్త): తాళ్ళపూడి: మండలం లోని వేగేశ్వరపురం గ్రామంలో ఒకటో వార్డు ఎస్సీ కాలనీ లో నెలకొన్న మురుగు నీటి పారుదల సమస్యలపై స్థానిక పంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి స్పందించి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. " తండా కాదు" అన్న వార్తకు స్పందన కల్గింది. సచివాలయ సిబ్బందిని అనారోగ్య సమస్యలపై పరిశీలించాల్సిందిగా సర్పంచ్ కొమిరెడ్డి పరశురామారావు వారికి ఆదేశించారు. ఈ మేరకు ఎస్సీ కాలనీలో వైద్య సిబ్బంది శిరీష గౌతమి ఏ ఎన్ ఎం సుమశ్రీ తదితరుల ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు పర్యటించారు. పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాస్ తమ సిబ్బందితో ముందుగా మురుగునీటిని బయటకు మళ్లించి, అనంతరం బ్లీచింగ్ చల్లించారు. సర్పంచ్ పరుశురామారావు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ ఏర్పాటు తమ ఎన్నికల హామీగా చెప్పామని, అక్కడ కావలసిన డ్రయిన్ సౌకర్యం తమ భాధ్యత అన్నారు. తాత్కాలికంగా చట్టు వేయించారు. నిధులు మంజూరు అయినమ్మటే మొదటిగా చేసే పని అదేనని ఆయన తెలిపారు. వేగేశ్వరపురం మొత్తం మీద మురుగునీరు బయటకు వెళ్లలేని పరిస్థితులకు గత పాలకుల చర్యలే ప్రధాన కారణంగా, ఇబ్బందిగా మారిందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ తొ పాటు వైకాపా నాయకులు సీర్ల బ్రహ్మానందం , కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి నాగంజనేయులు పాల్గొన్నారు.

## సామాజిక వర్గాల ప్రాబల్యాల మధ్య
## ఇరకాటం లో హోమ్ మంత్రి వనిత



తాళ్లపూడి అక్టోబర్14 (ప్రభాత వార్త) : కొవ్వూరు నియోజకవర్గ రాజకీయాలను శాసించే దమ్ము ఆ ఒక్క సామాజిక వర్గానికేనా, అంటే అవును అన్న సమాధానమే వినిపిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు. ఆ సామాజిక వర్గం అండ దండా లేకుంటే ఎన్నికల్లో నిలబడిన వ్యక్తి విజయం సాధించినా, మనుగడ కష్టమే అని కొవ్వూరులో నెలకొని ఉన్న పరిస్థితులను చరిత్ర చూపిస్తుంది. కొవ్వూరు ఎస్సి నియోజక వర్గంగా మారినప్పటి నుండే ఈ పరిస్థితి కనబడుతోందని ఆ సామాజిక వర్గం నుండి వినబడుతోన్న బలమైన వాదన. 1985 నుండి 2009 వరకు ఒక్క సారి తప్ప తెలుగుదేశం పార్టీయే కొవ్వూరు కంచుకోటగా విజయ పతాకం ఎగర వేసింది. ఇక్కడ ఎమ్మెల్యే అంటే అందరికి కృష్ణ బాబే గుర్తుకు వస్తారు. గతంలో 1995 లో జి.ఎస్ రావు ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటికీ ఎక్కువ కాలం ఎమ్మెల్యేగా వున్న వ్యక్తి మాత్రం కృష్ణ బాబు. ఆ తరువాత కాలంలో కొవ్వూరు ఎస్సి నియోజకవర్గంగా మారిన తరుణంలో కూడా రాజకీయం మొత్తం క్రిష్ణబాబు కనుసన్నలలోనే నడిచింది. 2019లో కృష్ణబాబు టీడీపీ ని వీడి ప్రస్తుత వైకాపా పాలనలో కూడా హోమ్ మంత్రి తానేటి వనితను బలపరిచింది కృష్ణ బాబే. ఎస్సి నియోజకవర్గంగా మారిన తరువాత నుంచి వైకాపా, టీడీపీలకు ప్రతినిధులుగా ఉన్న పెండ్యాల సోదరులు కృష్ణబాబు, అచ్చిబాబులు చుట్టూతానే రాజకీయం తిరుగుతోందని చెప్పవచ్చు. అక్కడివరకు బాగానే ఉన్నప్పటికీ, రెండవ స్థాయి నాయకులు తెరపైకి వచ్చిన దగ్గర నుంచి రాజకీయ కోణాలలో మార్పు చోటు చేసుకుంది. పెద్దలు అండ దండలతో ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారిని నియంత్రించే పనిలో రెండవ స్థాయి నాయక గణం చొరవ తీసుకుంటోందన్న కారణంగా వివాదాలు మొదలైయ్యాయి. ఎమ్మెల్యే కాదు మంత్రి అయినా సరే తమ షాడో పరిపాలన సాగలనతోనే ఆ సామాజిక వర్గం యొక్క పట్టు కొనసాగుతోందన్నది నగ్న సత్యం. మాజీ ఎమ్మెల్యే టివిరామారావు, మాజీ మంత్రి కే ఎస్ జవహర్ లు ఆ సామాజిక వర్గంతో ఇబ్బంది ఎదుర్కొన్న వారే కాగా, ఇప్పటికీ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఇటీవల ప్రస్తుత హోమ్ మంత్రి గా పనిచేస్తున్న డా. తానేటి వనిత కూడా అనేక విమర్శలు ఎదుర్కొంటున్నారు. గత పాలకులు కంటే జాగ్రత్తగా వ్యవహరిస్తూన్న మంత్రి వనితతో , కూడా కూడా ఉంటూ ప్రధాన పాత్రలు పోషించిన ఆ సామాజిక వర్గీయులు కారణంగానే తీవ్ర విమర్శలు ఎదుర్కోక తప్పలేదు. ఒక నొక సందర్భంలో ఆ సామాజిక వర్గం సహాయ నిరాకరణతో పాటు, చికటి ఒప్పందాలు మంత్రి వనితకు తలనొప్పిగా మారింది. అధికారంలో ఉండికూడా రాష్ట్ర మంతటా YSR కాంగ్రెస్ పార్టి గాలీ నడుస్తున్నప్పటికీ మునిసిపల్ ఎన్నికల ఒప్పందాలు, కొవ్వూరు అర్బన్ బాంక్య తదితర అంశాలు మంత్రి స్థాయిని దిగజార్చాయనే విమర్శలు లేకపోలేదు. ఈ నేపద్యంలోనే మంత్రి గ్రాఫ్ పడిపోయిందనీ, నియోజకవర్గంలో పార్టి బలహీనపడి, చాపకింద నీరులా సామాజిక వర్గ బలం ఏమాత్రం సన్నగిల్లలేదనే ఇంటిల్ జన్సీల రిపోర్టులు ఏకంగా సి ఎం దాకా వెళ్లిందన్నది సమాచారం. ఒక తరుణంలో మంత్రి సోదరునికి సీటుఇవ్వలని మాజీ MLA జొన్నకూటి బాబాజీరావు నేరుగా కృష్ణబాబుతో మంతనాలు జరిపారన్న కధనాలు నియోజకవర్గంలో గుప్పుమన్నాయి. పార్టిలోనూ, రాష్ట్ర మంత్రి వర్గంలోనూ వనిత కీలకంగా పనిచేస్తున్నప్పటికీ, రోజురోజుకు పెరుగుతున్న వివాదాలు, పార్టిలోని సామాజిక వర్గ నాయకుల విమర్శలు, తదితర అంశాలు అధిష్టానం దృష్టికి చేరుతున్నాయి. రానున్న ఎన్నికల్లో స్థానికుల సామార్ధ్యాలను అంచనాలు, సమర్ధతలను ఇంటిలిజెన్స్ రిపోర్టులు చూస్తున్న అధిష్టానం టికెట్టు ఇస్తుందా? ఇవ్వదా అన్నది ప్రశార్ధకం కాగా , ఇలాంటి సందర్బంలో మంత్రి తీసుకుంటున్న నిర్ణయాలు, సామాజిక వర్గ నాయకులలో మరింత వ్యతిరేకతకు దారితీస్తున్నాయి. ముదిరిన వివాదాన్ని రాష్ట్ర సలహా దారులు రాజీవ్ కృష్ణ స్వయంగా సర్ధు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల విజయవాడలో జరిగిన పార్టి రాజకీయ సమావేశంలో కొంతమంది నాయకులు నియోజకవర్గ పరిశీలకుల వద్ద పార్టిగురించి, మంత్రి వ్యవహార సైలి గురించి వివరణ ఇచ్చిన సందర్భాలు లేకపోలేదు. నియోజకవర్గంలో వేళ్ళూనిన సామాజిక వర్గాన్ని కాదని నిలబడేంతగా ఇప్పటి వరకూ వలస నాయకులు క్షేత్రస్థాలో బలం పుంజుకోలేక పోవడం శోచనీయం. పనులు కేటాయించినా, చివరికి ర్యాంపులు కేటాయించినా ఆ సామాజిక వర్గం వారు వ్యతిరేకంగా ఉండటం ఇటు పార్టిని బుజాలమీద మోస్తున్న నాయకులకు మింగుడు పడటంలేదన్నది నగ్న సత్యం. కానీ ఎస్సి సామాజిక వర్గాలు మాత్రం ఎన్నాళ్లీ అణిచివేత తత్వం అంటూ మనస్సులలో దాచుకున్న గళం పైకి వినిపిస్తున్నారు. తనను బలపర్చిన సామాజిక వర్గం ఒక ప్రక్క, స్వంత సామాజిక వర్గం ఒక ప్రక్క మంత్రి వనితను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అత్యంత ప్రతిష్టాత్మక హోమ్ మంత్రి పదవి తో పాటు స్వంత పార్టీలో కుంపట్లు చల్లార్చకోటానికి తీవ్రవత్తిడిని ఎదుర్కొనక తప్పడంలేదు. మంత్రికి వ్యతిరేకంగా తయారైన వర్గం ఇప్పటికే మాజి వద్దకు చేరి మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఎంత సమర్ధవంతంగా పధకాలను ప్రజలకు అందిస్తూ పరిపాలన చేస్తున్నప్పటికి వేళ్ళూని విస్తరించిన బలమైన సామాజిక వర్గాన్ని కాదని ప్రజలలో స్థిరపడాలంటే స్థానికత్వం, మూడు మండలాలలో తన ప్రాభల్యం మంత్రి పెంచుకొని ఉండాల్సింది. మిగిలన రెండేళ్ళ కాలంలో ఇంతటి వ్యతిరేకతను సద్దుమణిగించాలన్నా, తన సామార్ధ్యాన్ని నిలెబెట్టుకొవాలన్నా కొవ్వూరులో మంత్రి మించిన వ్యూహాలతో అడుగులు వేయ్యాల్సి ఉంది. ఇప్పటి వరకూ రాజ్యమేలుతున్న కింగ్ మేకర్స్ ని కాదని అనగలిగే సత్తా ఉందో, లేదో తెలియాలంటే వేచిచూడాల్సిందే మరి.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర గవర్నర్ భిశ్వభూషణ హరిచందన్ ఈనెల 15వ తేది శనివారం ఏలూరులో పర్యటించనున్న సందర్బంగా సంబంధిత ఏర్పాట్లను శుక్రవారం జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రెడ్ క్రాస్ భవనాన్ని ఆయన సందర్శించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి ఏర్పాట్లను వివరించారు. అదే విధంగా రాష్ట్ర గవర్నర్ ఆశ్రం ఆసుపత్రిలో నిర్వహించే కంటి వైద్యుల 7వ రాష్ట్ర సదస్సుకు (ఎపిఓఎస్) హాజరయ్యే ప్రాంగణాన్ని, సమావేశ మందిరంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా సదస్సు నిర్వాహకులు, డా. విష్ణువర్ధనరెడ్డి, డా. విజయభాస్కరరెడ్డిలతో సదస్సు నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఏ ఎస్పీ చక్రవర్తి, ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్, డియం అండ్ హెచ్ ఓ డా. బి. రవి, డిసిహెచ్ ఓ డా. ఎవిఆర్ మోహన్, మున్సిపల్ కమీషనరు షేక్ షాహిద్, తహశీల్ధార్ సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

## వసతి గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరులోని పలు సంక్షేమ వసతి గృహాలను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. అమీనాపేట తమ్మిలేరు ఏటిగట్టు ప్రాంతంలో ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టల్ ను ఆయన సందర్శించారు. వసతి గృహంలోని త్రాగునీరు, టాయిలెట్స్ సౌకర్యాలను పరిశీలించారు. వసతి గృహం ప్రక్కన ఖాళీగా ఉన్న ఇరిగేషన్ స్ధలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అమీనాపేటలోని సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న 3 సోషల్ వెల్ఫేర్, 3 బి.సి. వెల్ఫేర్ వసతి గృహాలను, బాలయోగి సైన్స్ పార్క్, అసంపూర్తిగా ఉన్న స్టడీ సర్కిల్ భవన నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ ప్రాంగణంలో ఉన్న వసతి గృహాలకు ఏటిగట్టుపై ఖాళీగా ఉన్న ఇరిగేషన్ స్ధలంలో నూతన భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత అమీనాపేటలోని వసతి గృహాల్లో విద్యార్ధినులతో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ త్రాగునీరు, టాయిలెట్ల సౌకర్యంపై ఆరా తీశారు. టాయిలెట్లకు రెగ్యులర్ మెయింట్ నెన్స్ ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్, సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూధనరావు, బి.సి. సంక్షేమాధికారి నాగరాణి, మున్సిపల్ కమీషనర్ షేక్ షాహిద్, డియం అండ్ హెచ్ ఓ డా. బి. రవి, డిసిహెచ్ డా. ఎ.వి.ఆర్. మోహన్, తహశీల్దారు సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఒక రాజధాని ముద్దు మూడు రాజధాని వద్దు...
## ఆకట్టుకున్న.. వెంకటేశ్వర స్వామి రథం

చాగల్లు, అక్టోబర్14, ప్రభాత వార్త : అమరావతి రాజధాని సాధన కోసం రైతులు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం చాగల్లుమండలం బ్రాహ్మణగూడెం నుండి ఎస్ ముప్పవరం వరకు పాదయాత్ర నిర్వహించారు పాదయాత్ర సాగిన ప్రాంతమంతా జై అమరావతి నినాదంతో హోరెత్తింది స్థానిక మహిళలు యువకులు వివిధ పార్టీల నేతలు అధిక సంఖ్యలో తరలివచ్చి రైతుల పాదయాత్రలకు మద్దతు తెలిపారు రైతుల యాత్రకు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు రైతులు పై పువ్వులు చల్లుతూ స్వాగతం పలికారు ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అంటూ రైతులు స్థానికులు నినాదలించారు అమరావతిని రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ టిడిపి నాయకులు జనసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు మాజీ మంత్రివర్యులు కే జోహార్ మాజీ



ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు నాదల శ్రీరామ్ చౌదరి ఆధ్వర్యంలో భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు రైతులు కౌలు రైతులు స్థానికులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## జాతీయ ఇరవై నాలుగు మహాసభలకు
## తరలి వెళ్తున్న సిపిఐ నాయకులు

లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 14 చింతలపూడి పట్టణంలో విజయవాడలో జరుగుతున్న జాతియ 24వ మహాసభలకు చింతలపూడి నుండి తరలివెళ్తున్న సీపిఐ నాయకులు,కార్మీక సంఘల నాయకులు



# నిడదవోలులో అమరావతి రైతుల పాదయాత్ర కు అపూర్వ స్పందన
# -మరోపక్క నిరసనల హోరు



నిడదవోలు అక్టోబర్ 14 ప్రభాత వార్త : అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అమరావతి రైతులు అమరావతి నుండి అరసివెళ్ళు వరకు నిర్వహిస్తున్న పాదయాత్రకు నిడదవోలు పట్టణం మండలంలో ఒకపక్క అపూర్వ స్వాగతం లభించగా మరోపక్క పెద్ద సంఖ్యలో నిరసన హోరు తో మూడు రాజధానులకు మద్దతుగా నిరసనలు నిర్వహించారు. ఈరోజు ఉదయం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో రెండవ రోజు అమరావతి రైతుల పాదయాత్ర నిడదవోలు మండలం మునిపల్లె నుండి ప్రారంభమైంది. టిడిపి నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు జేఏసీ పార్టీలు సభ్యులు రైతులు పాదయాత్రలో పాల్గొని తమ మద్దతు తెలిపారు .గ్రామ గ్రామాన రైతులు పూల వర్షం కురిపిస్తూ సంఘీభావం తెలిపారు . పాదయాత్ర నిడదవోలు పట్టణం చేరేసరికి దారి పొడుగునా అమరావతికి అనుకూలంగానూ మూడు రాజధానులకు మద్దతుగాను పెద్ద ఎత్తున రైతు సంఘం వివిధ సంఘాల పేరుతో అనుకూల వ్యతిరేక వర్గాలు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిడదవోలు పట్టణంలోకి పాదయాత్ర చేరగానే ఓవర్ బ్రిడ్జి వద్ద మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో రోడ్డుకు ఇరువైపులా నల్ల బెలూన్లు నల్ల బ్యాడ్జీలు నల్ల షర్టు ధరించి వికేంద్రీకరణకు మద్దతుగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్లే కార్డులు ధరించి నినాదాలు చేశారు. ఆ సమయంలో పెద్ద ఎత్తున ఉధృప్తి వాతావరణం నెలకొన్నది. పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొన్ని సందర్భాలలో ప్రదర్శనగా వెళుతున్న పాదయాత్ర రైతాంగానికి నిరసనకారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. మూడు రాజధానులకు మద్దతు ఇవ్వాలంటూ నిరసనకారులు కోరడం మరోపక్క ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించేందుకు



మాకు మద్దతు ఇవ్వాలంటూ చేతులు జోడించే రైతులు కోరడం చుపర్లను ఆకర్షించింది. మరోపక్క న్యాయవాదులు పలు సంఘాలు అమరావతి రైతులకు తమ మద్దతు ప్రకటిస్తూ నినాదాలు చేశారు నిరసనలు హోరు మధ్య పాదయాత్ర గణేష్ చౌక్ పంగిడి రోడ్డు నుండి కొవ్వూరు నియోజకవర్గం లోకి ప్రవేశించింది

# విద్యా వృక్షంలో మేటి అద్దేపల్లి కళాశాల



పాలకొల్లు – ప్రభాతవార్త : విద్యను పదిమందికి అందించేందుకు ఓ విశాలమైన దృక్పదంతో ప్రారంభించిన అద్దేపల్లి సత్యనారాయణమూర్తి కళాశాల స్వర్ణోత్సవాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగావుందని ఈ విద్యా సంస్థలో చదువుకుని తద్వారా ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించడం ద్వారా లక్ష్యం నెరవేరిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అద్దేపల్లి కళాశాల స్వర్ణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా సాగింది. మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధానతిచ్చి ఎలిమెంటరీ నుండి విదేశాలలో ఉన్నత విద్య వరకు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు కల్పిస్తూ అటు విద్యార్థులకు ఇటు విద్యాలయాలకు కూడా నిధులిస్తూ విద్యకు మకుటాయమాన స్థానాన్ని కల్పించడం జరిగిందన్నారు. అమ్మఒడి నుండి విద్యా కానుక వరకు నాడు–నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చడానికి ప్రభుత్వం నిధులు మంజూరుచేయడంలో ఎప్పుడూ వెనకబడలేదన్నారు. తద్వారా మంచి విద్యను మంచి పరిసరాలను విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థల సేకరణకు విగ్రహ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు, ఎంబిసి చైర్మన్ పెంఢ్ర వీరన్న, ఎస్సీ కమీషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్, యడ్ల తాతాజి, వి.టి. మల్లేశ్వరరావు, గజల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పలు నాటికలు, ఏకపాత్రాభినయాలు ఆకట్టుకున్నాయి. కళాశాల పూర్వ విద్యార్థులు తలసాని శ్రీనివాస్ అధ్యక్షతన మాట్లాడారు. డాక్టర్ సిహెచ్ సత్యనారాయణమూర్తి, చోడిశెట్టి జ్ఞాన శంకర్ అడ్డాల నాని, రమాకాంత్, కె. కృష్ణవర్మ, జాగు సత్యనారాయణ, కొంగరాపి వెంకటరమణ, కుమారస్వామిరాజా తదితరులు రధచక్రాల నాటిక ప్రదర్శించారు. రేలంగి నరసింహారావు తదితరులచే ఊ... అంటావా ఊఊ... అంటావా స్కిట్ ప్రదర్శించారు. పలువురు గానాలాపన చేసారు. చక్రావధానుల రెడ్డప్పదవేజి, గంటా రామ్మోహన్, గండేటి వెంకటేశ్వరరావు, మానాపురం సత్యనారాయణ తదితరులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# అత్తిలిలో నాడు – నేడు పనులు పరిశీలన



అత్తిలి – ప్రభాతవార్త : జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి శుక్రవారం అత్తిలిలోని బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు – నేడు పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన తరగతి గదులను పరిశీలించి తగిన ఆదేశాలిచ్చారు. పదోతరగతి విద్యార్థులను విద్యా వసతుల విషయమై ప్రశ్నించారు. బిహెచ్ శక్తీశ్వరరావు, శ్రీనివాసరావు, ఎ.వి. రామాంజనేయులు, వి.వి.ఎస్ రామారావు, డి. శారదా జ్యోత్స్న తదితర అధికారులు పాల్గొన్నారు.

# 27న కేంద్ర ఆర్థిక మంత్రి – 28న ముఖ్యమంత్రి పర్యటన

నరసాపురం – ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గంలో అధికారులకు ఊపిరి సలపడంలేదు. 14వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని తొలుత ఇచ్చిన సమాచారంతో వివిధ పనులు చేయించడంలో అధికారులు నిమగ్నమయ్యారు. ఓ వైపు భారీ వర్షాలు మరోవైపు పనులు వేగవంతం అధికారులకు సమస్యగా మారింది. ఆ తరువాత ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల 28కి మారింది. వాస్తవంగా 14నే జరిగివుంటే వైకాపా శ్రేణులకు ఇబ్బంది కలిగేది. 14వ తేదీన నరసాపురం నియోజకవర్గంలో వర్షం ఏమాత్రం తగ్గలేదు. దీనికి తోడు ఈ నెల 27న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక మంత్రిగా మొదటిసారిగా జిల్లాకు అధికారిక పర్యటనగా వస్తున్నారు. ఆమె దత్తత గ్రామమైన పెదమైనవానిలంకలో మంజూరు చేసిన పనుల పరిశీలనకు మత్స్యకారుల కుటుంబాలు, డ్వాక్రా గ్రూపులతో ముఖాముఖి చర్చకు మంత్రి విచ్చేస్తున్నారు. మంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి. మురళి, సబ్‌కలెక్టర్ ఎం. సూర్యతేజ, అడిషనల్ ఎస్పీ రవికుమార్, వేణుగోపాల్, లోకేశ్వరరావు, రమణ తదితర అధికారులు సమీక్ష జరిపారు. ఆ మరనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన కూడా నరసాపురం నియోజకవర్గంలోవుంది. పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేస్తారు. వంద పడకల ఆసుపత్రికి బస్టాండ్ ఆధునిక భవంతికి ఆయన ప్రారంభోత్సవం జరుపుతారు. దీంతో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను అధికారులు అద్దంలా మార్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.

# యర్రమిల్లి కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రామ్




నరసాపురం – ప్రభాతవార్త : స్థానిక వైఎన్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రామ్ జరిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి. అప్పారావు అధ్యక్షత వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ వైఎన్ కళాశాలలో విద్యార్థులకు చక్కటి వసతులను కల్పించామని ఇందులో వారు గ్రంధాలయాలను డిజిటల్ ల్యాబ్‌లను వినియోగించుకుని మంచి ప్రగతి సాధించాలన్నారు. ఆర్.వి. సుబ్బారావు, ఆర్ పార్ధసారధి, సిహెచ్ కనకారావు, సాయిబాబా, గంధం శ్రీరామకృష్ణ, సిహెచ్ శ్రీనివాస్, బి. వెంకటరత్నం, సోమేశ్వరి, ఎస్. యాకూబ్, అలీషా తదితరులు మాట్లాడారు. హెచ్‌ఆర్‌డి సెంటర్ ద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చుకోవాలన్నారు.

# వైస్ ఎంపీపీ ఇందుకూరి దాతృత్వం
## పాఠశాలకు ఫ్యాన్లు బహుకరణ



పోడూరు, అక్టోబర్–14, ప్రభాతవార్త: పోడూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఇందుకూరి సీతారామరాజు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రం పోడూరు కల్నల్ డిఎస్ రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ 10,000 విలువ చేసే సీలింగ్ ఫ్యాన్లను ప్రధానోపాధ్యాయులు ఐ జనార్ధన్ రావుకు శుక్రవారం అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అధ్యక్షురాలు సుమంగళి మాట్లాడుతూ వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు తన జన్మదినం సందర్భంగా పాఠశాలకు ఫ్యాన్లు అందజేయడం ఆయన దాతృత్వ గుణానికి నిదర్శనం అని అన్నారు. వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు స్ఫూర్తితో పాఠశాలల అభివృద్ధికి దాతల ముందుకు రావాలని కోరారు. వైస్ వైస్ ఎంపీపీ సీతారామరాజు మాట్లాడుతూ కల్నల్ డిఎస్ రాజు ఉన్నత పాఠశాలను తన తాత నిర్మించారని, దీంతో ఈ పాఠశాలకు తనకు విడదీయరాని సంబంధం ఏర్పడిందని అన్నారు. అందుకే ఈ పాఠశాలంటే తనకు ఎంతో అభిమానం అని అన్నారు., ఈ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సాయి బాబా, ఎస్ఎంసి చైర్మన్ బి శ్రీనివాస్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలతో గుడిసెలు వేయిస్తాం...!

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : ప్రభుత్వ భూములను ఉపయోగించలేని పక్షంలో తామే పేదలతో గుడిసెలు వేయిస్తామని ప్రజాప్రతినిధులను, అధికారులను సీపీఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం హెచ్చరించారు. శుక్రవారం జంగారెడ్డిగూడెం సీపీఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటి సభ్యులు ఎస్‌కె.సుభాషిణి, మండల కమిటి సభ్యులు అందుగుల ప్రభాకరరావు, రాయల దుర్గారావు, పల్లపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 16న గాంధీ భవన్ పరిరక్షణ ప్రత్యేక సమావేశం

నిడమర్రు, అక్టోబరు 14, ప్రభాతవార్త: నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలోని గాంధీ భవన్ పరిరక్షణ కోసం ఈ నెల 16వ తేది ఉదయం 10 గంటలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా సర్వోదయ మండలి సంయుక్త కార్యదర్శి సాగిరాజు జానకీరామరాజు, ఇందుకూరి ప్రసాదరాజులు తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి వైస్‌చైర్మన్ డి.చక్రపాణి (ఐఏఎస్) హాజరు కానున్నారనానరు. అనంతరం భవన పటిష్టత, స్థితిగతులను ఇంజనీర్ల బృందం పరిశీలిస్తుందన్నారు. గాంధేయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రక్తహీనత నివారణ బాధ్యత ఆరోగ్య సిబ్బందిదే...!

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : బాలికల్లో రక్తహీనత నివారణ బాధ్యత ఆరోగ్య సిబ్బందిదేనని జంగారెడ్డిగూడెం డివిజన్ అభివృద్ధి అధికారి (డీడీవో) ఎం.రాజు అన్నారు. జిల్లా సచివాలయాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికల్లో రక్తహీనత నిర్మూలన – బాల్య వివాహాలు నివారణ' అనే అంశంపై చర్చించారు. డీడీవో రాజు మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి కృపావరం మాట్లాడుతూ అందరి సమష్టి కృషితో రక్తహీనత నివారణ, బాల్య వివాహాలను నివారించాలన్నారు. సచివాలయాల శాఖ జిల్లా కోఆర్డినేటర్ స్నేహన్ రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించారు. అనంతరం ఆమె డాంగేనగర్‌లోని వార్డు సచివాలయాన్ని సందర్శించారు. ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, సచివాలయ అడ్మిన్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# నీట మునుగుతున్న రహదారులు
## – అవస్థలు పడుతున్న విద్యార్థులు



నిడమర్రు, అక్టోబరు 14, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఎస్సీ ఏరియా పాఠశాల సమీపంలోని రహదారి వర్షాలకు నీట మునుగుతుంది. రోడ్డు కంటే డ్రెయినేజీ ఎత్తు కావడం, కనీసం కచ్చా డ్రెయిన్లు లేకపోవడం వంటి కారణాలతో రోడ్డుపైనే వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో స్థానిక పాఠశాలకు చెందిన విద్యార్థులు మురుగు, వర్షపు నీటిలోనే రాకపోకలు సాగించవలసి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండాపోయిందని, పంచాయతీకి నిధులు లేవని చెబుతున్నారని పేర్కొంటున్నారు. వర్షపు నీరు రోజుల తరబడి రోడ్డుపై నిలిచిపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


# నూకాలమ్మవారికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పుర దేవత నూకాలమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. అలమండ సన్యాసిరావు – జోగమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనుమడు, కుభేరా చిట్ చైర్మన్ అలమండ శ్రీనివాస్ అమ్మవారి పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ నిమిత్తం లక్షా వెయ్యి 116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు, నూకాంబిక సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పోలియో నివారణ నిధి సేకరణపై అవగాహన కార్యక్రమం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో శుక్రవారం పోలియో నివారణ నిధి సేకరణపై రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు దాకారపు కృష్ణ, ఊడా రాంగోపాల్ (గోపీ)లు మాట్లాడుతూ పోలియో నివారణలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. అనంతరం పోలియో నిధి సేకరణ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోరా రేవతిరాణి, రోటరీ క్లబ్ ప్రతినిధులు కాళ్ళ వెంకటరామారావు, రొంగల దేవీప్రసాద్, బవిరిశెట్టి తిలక్, కిడ్స్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముసురు... ఉసురు



ఉండి, అక్టోబర్ . 14.ప్రభాతవార్త : మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రజల జీవన విధానం పై ప్రభావం చూపిస్తున్నాయి .ఎడతెరిపిలేని వర్షాలు రైతులు ,ఆక్వా రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న నాయి .మరోపక్క పశువులకు సరైన ఎం డి గడ్డి ,పచ్చ గడ్డి ,లేక ఉసూరుమంటూ కాలం వే లదీస్తున్నాయి .ఇంకోపక్క ఆక్వా రైతులు తరచూ విద్యుత్ కోతల కారణంగా ఏ ఢి యేటర్స్ తిప్పేందుకు నానా అవస్థలు పడుతున్నారు .ఆక్సిజన్ లెవెల్స్ పడిపోయి రొయ్యలు చనిపోతే ఏమోనని ఆక్వా రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి .మరోపక్క వరి రైతులు ఇదే వర్షం మరో రెండు మూడు రోజులు కొనసాగితే వరి చేలు నీటమునిగి పోతాయని ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఏది ఏమైనా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతులు, ఆక్వా రైతులు, పశువుల ను ఉసూరుమనిపి స్తుంది. వర్షాలు ఎప్పుడు తగ్గుముఖం పడతాయో నని రైతులు ,ఆక్వా రైతులు,వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు .

# సీనియర్ సిటిజన్స్ చట్టంపై అవగాహన

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : వృద్ధులకు భరోసా కల్పించడానికి సీనియర్ సిటిజన్స్ చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకునూరి రామచంద్రరావు అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కంపేట, శ్రీనివాపురం గ్రామాల్లో బాపూజీ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు నిర్వహించారు. పోల్నాటి వెంకయ్య, ఎలికకే రామచంద్రరావు, మందపాటి ముక్కయ్య, పారేపల్లి సిద్ధయ్య, అసోసియేషన్ కార్యదర్శి దల్లి కేదారేశ్వరిరెడ్డి, కోడూరి ఆంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# యల్లమిల్లి లో వైఎస్సార్ పార్టీనుండి టిడిపికి చేరిక



గండేపల్లి అక్టోబర్ 14 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు మద్దిపూడి వీరసత్యనారాయణ, సుంకపల్లి వీరవెంకట సత్యనారాయణ ( సీఎం) మద్దిరెడ్డి కృష్ణార్జున, దేవిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుండి టిడిపి పార్టీలోకి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన మురారి చంటి ( నాగరాజు ) మురారి సుబ్బారావు, కరుపోతు దేవిడ్ రాజు, తలారి అబ్బులు, గోంగ వెంకన్న పులపకోరు పరమటయ్య, కొత్తపల్లి సూరిబాబు,పాక తిరుపతయ్య, కరుపోతు ప్రసాద్ గుర్రాల పాములు మురారి వీర్రాజు సిద్ధబత్తుల అప్పారావు గోనుపాటి అబ్బులు నక్క రాజు మురారి అబ్బులు పులుపుకోర చందర్రావు టిడిపిలోకి సాధారంగా ఆహ్వానించి నెహ్రూ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందనడానికి ఈ చేరికలే నిదర్శనమని అన్నారు

# రబీ సీజన్‌కు నీటి విడుదల



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం దొరమామిడి జల్లేరు జలాశయం నుంచి పంట కాలువ ద్వారా రబీ సీజన్‌కు సంబంధించి సాగునీటిని శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం రాముడు, ఆరేటి సత్యనారాయణ, గగులోతు మోహనరావు, పోలిన సుబ్రహ్మణ్యం, బొండు బాబు, వెంకట్రావు, కాలింగి వెంకటేశ్వరరావు, రైతులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ గా శుభం బన్సల్

రంపచోడవరం. అక్టోబర్ 14 ప్రభాత వార్త : రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ గా శుభం బన్సల్ శుక్రవారం సాయంకాలం వేద మంత్రాలతో బాధ్యతలు స్వీకరించారు సబ్ కలెక్టర్ చాంబర్లో నూతన రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ మాట్లాడుతూ 2020 ఐఏఎస్ బ్యాచ్ ఎంపిక కాబడి ఢిల్లీలోని అసిస్టెంట్ కలెక్టర్గా శిక్షణ పొందడం జరిగిందని అదేవిధంగా శిక్షణ అనంతరం రంపచోడవరం సబ్ కలెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగిందని ఆయన తెలిపారు, ఏజెన్సీలోని రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు నిబంధనల ప్రకారం గిరిజనులకు అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, అదేవిధంగా స్పందన సమస్యలు, 1/ 70 చట్టం సమస్యలు ముటేషన్లు, గ్రామ సచివాలయాల పనితీరు, మీ-సేవ, ఎ పి. సేవ, సివిల్ సప్లై సమస్యలు, జగనన్న శాశ్వత భూహక్కు పథకం, భూములకు రీ సర్వే, కొత్త పట్టాలు మంజూరు, నేషనల్ హైవే భూసేకరణ భూములు కోల్పోయిన రైతులకు. ఇల్లు కోల్పోతున్న ఇంటి యజమానికి భూ సేకరణ చట్టం 2013 ప్రకారము నష్టపరిహారం చెల్లించుట, ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం, అసైన్మెంట్ చట్టం ప్రకారం భూమిలేని నిరుపేదలకు చట్టం ప్రకారం పట్టాలు మంజూరు చేయుట, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ నిబంధన ప్రకారము తగు చర్యలు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జనవరి ఒకటి



2023 నాటికి 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు ఫారం -6బి ద్వారా ఆధార్ అనుసంధానంతో దరఖాస్తు చేసుకున్న అందరికీ ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రెవిన్యూ శాఖకు సంబంధించిన ప్రతి సమస్య నిబంధనల ప్రకారం త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు ముందుగా నూతన సబ్ కలెక్టర్ వారికి రెవిన్యూ అసోసియేషన్ ద్వారా మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పీ యన్ వి. ప్రసాద్, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి, యం, సావిత్రి, డిప్యూటీ తాసిల్దారులు, పొదిలి వెంకటేశ్వరరావు, ఎం వివి సత్యనారాయణ, శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్లు అక్రమ్, పాల్ బాబు, లక్ష్మణ్, అజీమ్, సుబ్రమణ్యం, పురోహితులు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు,

# డిమాండ్స్ ను ఐక్యంగానే సాధించుకుందాం..


అంబాజీపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ ఎల్ ఐ సి ఏజెంట్లు నాలుగు రోజులుగా చేపదుతున్న ధర్నా శుక్రవారంతో ముగిసింది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఫెడరేషన్ (లియాపి)జాయింట్ యాక్షన్ పిలుపు మేరకు అమలాపురం ఎల్ఐసి బ్రాంచ్ యూనియన్ కోశాధికారి కొల్లు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం వద్ద చేపట్టిన ముగింపు ధర్నా కార్యక్రమంలో పలువురు భీమా ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఐక్యంగానే డిమాండ్స్ ను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ భీమా రంగంలో ఐ ఆర్ డి ఐ ఏ తీసుకొస్తున్న పెనుమార్పులను వ్యతిరేకిస్తూ నినాదాలు చేసారు. పాలసీ ప్రీమియంలపై జీఎస్టిని రద్దు చేయాలని,పాలసీలపై తీసుకున్న రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించాలని,పాలసీదారులకు ఇన్సూరెన్స్ సంస్థ మెరుగైన సేవలు అందించాలని, ఏజెంట్స్ కు గ్రాడ్యుటీ గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ 'రెస్ట్ డే' ను పాటించారు. సిటిజన్ చాటర్ ప్రదర్శించాలని, ఏజెంట్ల సంక్షేమ నిధిని ఏర్పాటు



చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం బ్రాంచ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సుందరనీడి శ్రీనివాసరావు, ఏజెంట్లు బి.ఎస్.ఎల్.మల్లేశ్వర రావు,ఒరిగేటి బాలరాజు,మట్టపర్తి యేసుదాస్,కె.వి.వి.సత్యనారాయణమూర్తి, పెట్టా వెంకటరావు, కోళ్ల పద్మాజీరావు, పుచ్చకాయల వెంకట్రావు,కాదంబరి కామేశ్వరరావు, కాండ్రేగుల బాల కుమారి, ఎస్ ఎస్ ఆర్ దేవి, ఎల్వి వరలక్ష్మి,కుసుమ వెంకటేశ్వరరావు, రొక్కాల శ్రీనివాసరావు,కడలి శ్రీనివాసరావు,నెల్లి ప్రసాద్, కేతా వీరాస్వామి, కొప్పిశెట్టి వీరాంజనేయులు, కేతా నరసింహ శెట్టి,దెంగేటి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణం లేక బందమామిడి గిరిజన గ్రామా ప్రజలు కష్టాలు

రంపచోడవరం అక్టోబర్ 14 ప్రభాత వార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం లో బందమామిడి గ్రామానికి రంపచోడవరం సుమారు అర కిలోమీటర్ దూరం కానీ బందమామిడి గిరిజన విద్యార్థులు ప్రజలు నిత్యం తిరిగే వాహనదారులు ఆ గ్రామానికి వెళ్లాలంటే పందిరిమామిడి జంక్షన్ నుండి పందిరి వీధి మీదుగా ఐదు కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి అదే రంపచోడవరం సాయి నగర్ నుండి కూత వేటు దూరంలో రంపకాలవను దాటుకుని ఆ గ్రామం ఉంది. ఆ గ్రామానికి వంతెన నిర్మాణం లేకపోవడంతో నిత్యం తిరిగే గిరిజన ప్రజలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇతరులు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గత మూడు నెలల నుండి వర్షాలు విపరీతంగా కురవడంతో వీరి ప్రయాణం వర్ణనాతీతం. సాయి నగర్ నుండి బందమామిడి గ్రామం మధ్యలో కాలువకు అడ్డంగా చెట్టు పడి ఉంది ఆ చెట్టుకి విద్యుత్ స్తంభాలకు ఉపయోగించే వైర్ ను లాగి కట్టి ఆ వైరు ద్వారా ప్రజలు పిల్లలు విద్యార్థులు వాగు దాటుతున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన ప్రయాణం కావున వంతెన నిర్మాణం తొందరగా చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వైభవంగా శ్రీ బాల బాలాజీ పవిత్రోత్సవాలు

మామిడికుదురు. అక్టోబర్14 ప్రభాతవార్త. మామిడికుదురు మండలం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో రెండవ రోజైన శుక్రవారం పవిత్రోత్సవ కార్యక్రమములు అత్యంత వైభవంగా జరిగాయి. ఈసందర్భాన్ని పురస్కరించుకొని ఉదయం ఎనిమిది గంటలకు చతుర స్థాన అర్చనలు ,అగ్ని ప్రతిష్టాపన, పవిత్ర ఆరోహణ, శ్రీవారికి 27 కళాశాలతో స్నపన తిరుమంజనం, ప్రాయశ్చిత్త హోమం, నివేదన అనంతరం తీర్థప్రసాద గోష్టి సాయంత్రం 6 గంటలకు చతుర స్థాన అర్చనలు, నివేదన ,మంగళ శాసనం అనంతరం తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు జరిగాయి.కార్యక్రమాల్లో పి.గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు అప్పనపల్లి గ్రామ ఎంపీటీసీ మరియు వైయస్సార్ పార్టీ నాయకుడు తులాగోపాలకృష్ణ, కొండేటి వికాస్, కార్యకర్తలు ఆలయ కమిషనర్



మరియు కార్య నిర్వహణ అధికారి ఎం కె .టి .నాగ వరప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు చిట్టాల సత్తిబాబు, బత్తుల విజయ గంగారత్నం, మానుపాటి సూర్య కుమారి, గూటం శ్రీనివాస్,కొమ్ముల సూరిబాబు, పి. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్ట్ ప్రేమ్ కుమార్ మృతి



కోరుకొండ అక్టోబర్ 14 (ప్రభాతవార్త)కోరుకొండ మండలంలోపలుపత్రికలలో విలేకరిగా పనిచేస్తున్న కోరుకొండ గ్రామానికి చెందిన జిపి ప్రేమ్ కుమార్(53) గురువారం తెల్లవారుజామున కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని ఆయన బంధువులు తెలిపారు. గత కొంతకాలంగా ఆయన కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ కాకినాడలో వైద్య సేవలు పొందుతూ తుది శ్వాస విడిచారన్నారు. ప్రేమ్ కుమార్ జర్నలిస్ట్ వృత్తినే కాకుండా లూథరన్ మిషన్ పాస్టర్ గా పలు క్రైస్తవ దేవాలయాల్లో పని చేశారని అన్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు కలిగి ఉన్నారు. ప్రేమ్ కుమార్ పార్థివ దేహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం భూస్థాపన చేశారు. ఆయనఅకాలమరణంస్థానికవిలేకరులను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# పేరవరం, వెలిచేరు లంకలలో ఎస్ ఈ బి దాడులు, నలుగురిపై కేసు నమోదు పెద్ద మొత్తంలో ఊట ధ్వంసం.

ఆత్రేయపురం, అక్టోబర్ 14( ప్రభాతవార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం పేరవరం వెలిచేరు లంకలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తపేట ఎస్ ఈ బీ సిబ్బంది, అమలాపురం టాస్కోర్స్ సిబ్బంది, ఏపీఎస్పీ సిబ్బంది గురు, శుక్రవారాలలో ఆకస్మికంగా దాడులు నిర్వహించి నాటు సారా తయారీకి ఉపయోగిస్తున్న పెద్ద మొత్తంలో బెల్లపుఊట ను ధ్వంసంచేశారు. వెలిసేరు గ్రామానికి చెందిన వీరమల్లు దుర్గాప్రసాద్, అయినం దుర్గారావు అలాగే పేరవరం గ్రామానికి చెందిన తాళ్ల వెంకన్న, యార్లగడ్డ సోమయ్య అని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుతెలిపారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ వీరబాబు, ఎస్ ఈ బి సి ఐ, మద్దాల శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బస్ పాస్ లు పంచిపెట్టిన శ్రీనివాసరావు

గొల్లప్రోలు, అక్టోబర్14(ప్రభాతవార్త) : గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో నివసిస్తున్న మల్లిపూడి శ్రీనివాసరావు అనే వ్యక్తి శుక్రవారం స్థానిక చేబ్రోలు జెడ్పీ హైస్కూల్లో 8,9,10 తరగతుల వీద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు పంచిపెట్టారు.వివరాల్లోకి వెళ్తే చేబ్రోలు గ్రామంలో హైస్కూల్ ఊరి చివర రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల రోజూ విద్యార్థులు స్కూలు రాకపోకలకు ఇబ్బంది పడడం చూసిన శ్రీనివాసరావు విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు అందజేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు.విద్యార్థులకు తనవంతు తోడ్పాటు గా 300 మంది పిల్లలకు బస్ పాస్ లు ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేడు నవీన్ కుమార్ మహాపాదయాత్ర విజయవంతం చేయాలి -టిడిపి మండలాధ్యక్షుడు పోతుల మోహన్ రావు

గండేపల్లి అక్టోబర్ 14 (ప్రభాతవార్త): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తనయుడు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ గండేపల్లి మండలంలో గ్రామ గ్రామాన చేపడుతున్న మహాపాదయాత్ర విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్రావు టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు.గండేపల్లి టిడిపి పార్టీ కార్యాలయంలో పాదయాత్ర రూట్ మ్యాప్ ను విడుదల చేశారు. ఈనెల 15వ తేదీ శనివారం మురారి లో పాదయాత్ర ప్రారంభమై గండేపల్లి చేరుకుంటుందని, 16వ తేదీ గండేపల్లి, రామయ్య పాలెం, సింగరంపాలెం, 17వ తేదీ సింగరంపాలెం, కె. గోపాలపురం, ఎస్టీ రాజాపురం, 18వ తేదీ ఎస్టీ రాజాపురం మల్లేపల్లి, సుబ్బయ్యమ్మపేట, ఉప్పలపాడు, 19 ఉప్పలపాడు,



బొర్రంపాలెం, తాళ్లూరు, 20వ తేదీ తాళ్లూరు, నీలాద్రిరావుపేట, జెడ్ రాగంపేట గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మిగిలిన గ్రామాలలో షెడ్యూల్ తర్వాత ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇప్పెర్ల బాబి, బొల్లంరెడ్డి రామకృష్ణ,వెంపాటి రాజు, ఆళ్ళ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బస్ పాసుల పంపిణీ

గోకవరం, అక్టోబర్ 14 ప్రభాత.వార్త : గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోకవరం ఏపీఎస్ఆర్టీసీ డిపో వారిఆధ్వర్యంలో. గోకవరం మండలం ఎం.పీ.పీ సుంకర శ్రీవల్లి వీరబాబు. మరియు పార్వతి పరమేశ్వరి ఎంటర్ప్రైజెస్. వారి ఆర్థిక సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు 200 మందికి ఉచిత బస్సు పాసులు అందించడం జరిగిందని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రమీలరాణి తెలియజేశారు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే బస్సు పాసులను తన సొంత ఖర్చుతో .. శుక్రవారం గోకవరం మండలం రంప ఎర్రం పాలెం హై స్కూల్ లో ఉచిత బస్సు పాసులు .. సుంకర.రమణ సావిత్రమ్మ చారిటబుల్ పేరుతో బస్సు పాస్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో. ఏపీఎస్ఆర్టీసీ గోకవరం డిపో మార్కెటింగ్ నెంబర్స్ ఎంఎంఎస్ నారాయణ కే శ్రీనివాసరావు



హై స్కూల్ హెడ్ మాస్టర్ , ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారని తెలిపారు..

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఆత్రేయపురం, అక్టోబర్ 14( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఘనంగా పదవ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో ఉత్సవాలు ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు ప్రారంభించారు. ఉదయం స్వస్తివచనం,విశ్వక్సేన పూజ,పుణ్యాహవాచనము, రుత్విక్ వరుణ, దీక్షాధారణ, అగ్ని ప్రతిష్టాపన, అకల్మషహోమము, విశేషఅర్చనలు నిర్వహించారు. మత్స %శీ% గ్రహణ, అంకురార్పణ, వాస్తు పూజ, అగ్ని మదనము, వాస్తు హోమము, నవ మూర్తి ఆవాహన, బేరి పూజ, ద్వజారోహణ, రాత్రి వైభవంగా శేష వాహన సేవ, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదాల వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఓ ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, ఇతర సభ్యులు ఆలయ అర్చకులు వేద పండితులు సహాయ సహకారాలు అందించారు. అలాగే తణుకు చెందిన బుద్దాల వెంకటేశ్వరరావు శ్రీమతి సత్యవాణి దంపతులు స్వామివారికి 230 గ్రాముల బంగారు సూర్య కటారి సమర్పించారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు స్వామి వారి ఫోటో తీర్థప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

